

ఆంధ్రప్రభ

గ్రేటర్ సమాచారం

నిషేధిత డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

నిందితుడి వివరాలు వెల్లడించిన మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి

డ్రగ్స్‌ను మీడియాకు చూపుతున్న ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి

పేట్‌బషీరాబాద్, మే 27 (ప్రభన్యూస్) : నార్కోటిక్ డ్రగ్స్ విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సోమవారం సూరారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్ రెడ్డి నిందితుని వివరాలు తెలియజేశారు. కేరళ రాష్ట్రంకు చెందిన జోసఫ్ బాబు కుమారుడు జిబిన్ బి.సి. (22) ఏ టు జెడ్ ఇన్‌స్టిట్యూట్‌లో కాలేజ్ ఆటోమొబైల్స్ కోర్సులో విద్య అభ్యసించాడు. ఇతను చెడు అలవాట్లకు బానిసై తల్లిదండ్రులు పంపించే డబ్బు సరిపోకపోవడంతో అక్రమదారిలో డబ్బును సంపాదించేందుకు హైదరాబాద్ నగరానికి వచ్చాడు. జిబిన్ బిసి హైదరాబాద్‌లోని తెలిసిన ఫ్రెండ్ ద్వారా బిజ్జు అచ్చితం ద్వారా ఎండిఎంఏ డ్రగ్స్‌ను 6 గ్రాములు తెప్పించుకొని సోమవారం ఉదయం 11 గంటలకు సమయంలో గాజులరామారం ఆదర్శనగర్ లోని మెట్రో ఫంక్షన్ హాల్ వద్ద అటుగా వచ్చి పోయే వారికి డ్రగ్ ను అమ్మేందుకు ప్రయత్నిస్తూ ఉండడంతో సూరారం పోలీస్‌స్టేషన్ సంబంధించిన సిబ్బంది అక్కడ విధుల్లో ఉన్నారు. అనుమానస్పదంగా కనిపించడంతో అతని దగ్గర తనిఖీ చేయడంతో రెండు గ్రాముల డ్రగ్స్ పట్టుబడడం జరిగింది. వెంటనే జిబిన్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా అక్రమ దారిలో డబ్బును సంపాదించేందుకు డ్రగ్సును విక్రయించే ప్రయత్నం చేశానని చెప్పడంతో కేసు నమోదు చేసుకొని స్నేహితుని సోమవారం రిమాండ్ తరలిస్తున్నట్టుగా ఎసిపి శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు.

9 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

మీర్‌పేట్, మే 27 (ప్రభ న్యూస్): విశ్వసనీయమైన సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేసి 9 మంది పేకాట రాయుళ్లను పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న సంఘటన మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ కాశీ విశ్వనాథ్ తెలిపిన వివరాల మేరకు బాలాపూర్ మండలం నాదరుగుల్ పరిధిలోని అశోక్ రెడ్డి వెంచర్లోని ప్లాట్. నెం: 16లో గల గృహాన్ని పేకాట స్థావరంగా మార్చుకొని కొంత మంది బెట్టింగ్ పెట్టి పేకాట ఆడుతున్నారని శనివారం సాయంత్రం సుమారు 4:30 గంటలకు తమకు సమాచారం అందగా తక్షణం సదరు పేకాట స్థావరంపై దాడిచేసి పేకాట ఆడుతున్న అనుమోలు హనుమంతరావు, గంగవరపు పద్మయ్య, పోకూరి వీర నారాయణ,మదరాపు బ్రహ్మయ్య, తన్నీరు సత్యనారాయణ, కొవ్వూరి సుధాకర్ రెడ్డి, కంబాలపల్లి మాల్యాద్రి, సల్ల శ్రీనివాస్, కిల్లరి సుబ్బయ్యలను రెడ్ హ్యాండెడ్ పట్టుకున్నారు. బడంగ్ పేట్ పరిసర ప్రాంతాలకు చెందిన నిందితుల నుండి రూ.1,15,110 నగదు, 4 సెట్లు పేక ముక్కలు, 9 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని గేమింగ్ యాక్టు కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

పోలీసులు పట్టుకున్న పేకాటరాయుళ్లు

కత్తితో బెదిరించి నగదు చోరీ

పాత నేరస్తులు అరెస్ట్

తార్నాక, మే 27,(ప్రభ న్యూస్): ఒక వ్యక్తిని బెదిరించి, సెల్ఫోన్, డబ్బులు లాక్కున్న దుండగులను లాలాగూడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పాతకక్షలను మనసులో పెట్టుకుని ఓ వ్యక్తిపై కత్తితో దాడి చేసి పారిపోతూ ఈ ఘటనకు పాల్పడ్డారు. లాలాగూడ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ రావుల గిరిధర్ కేసు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్త్ లాలాగూడలోని జామియా మసీదు ప్రాంతానికి చెందిన రౌడీషీటర్ ఆసిఫ్ రెహ్మాన్ (31) అలియాస్ టైగర్ అనే వ్యక్తి వృత్తిరీత్యా ఆటోడ్రైవర్. తన ఇంటి సమీపంలో నివాసముండే తాడూరి కృష్ణ అనే వ్యక్తితో టైగర్కు పాత గొడవలు ఉన్నాయి. అవి మనసులో పెట్టుకున్న టైగర్ ఈ నెల 24న కృష్ణపై కత్తితో దాడి చేయగా, అతని మెడపై గాయమైంది. దీంతో అక్కడి నుంచి టైగర్ తో పాటు తన స్నేహితులైన సోహైల్ షేక్ చాంద్ (19) అలియాస్ సోహైల్ (వృత్తిరీత్యా పెయింటర్), మరో బాలుడితో కలిసి రెండు ద్విచక్ర వాహనాలపై పర్యారయ్యాడు. ఈ క్రమంలో లాలాగూడలోని రైల్వేక్వార్టర్స్ ప్రాంతంలో మహ్మద్ అఫ్రోజ కు కత్తి చూపిస్తూ బెదిరించి, అతని నుంచి కొంత నగదు, సెల్ ఫోన్ ను లాక్కొని పారిపోయారు. దీంతో బాధితుడు లాలాగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తుండగా, విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు సోమవారం నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి ఒక పోల్టెడ్ కత్తి, హీరో ఫ్యాషన్ బైక్, హోండా యాక్టివా, ఒక సెల్ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో ఇద్దరిని రిమాండ్కు, బాలుడిని జువైనల్ హోమ్కు తరలించారు. టైగర్ పై ఇది వరకు లాలాగూడ పోలీస్ స్టేషన్లో ఆర్మ్స్ యాక్ట్, హత్యాయత్నం, ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసులు, బాలుడిపై మార్కెట్ పోలీస్ స్టేషన్లో ఐపీసీ 382 కింద, లాలాగూడ పోలీస్ స్టేషన్లో లో ఐపీసీ 379 కింద కేసులు గతంలో నమోదయ్యాయి. ఈ సమావేశంలో ఏసీపీ జైపాల్ రెడ్డి, ఇంచార్జి సీఐ రమేష్ గౌడ్, ఎస్సైలు నాగరాజుయాదవ్, షాహీద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ రావుల గిరిధర్

సెల్ ఫోన్ దొంగలు అరెస్ట్

- రెండు సెల్‌ఫోన్లు, రూ.1200లు నగదు స్వాధీనం
- సెల్ ఫోన్ దొంగలపై ప్రజలకు అవగాహన కల్పిస్తాం : ఏసీపీ వీ రఘు

సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ రఘు, పోలీసులు

కాచిగూడ, మే 27 (ప్రభ న్యూస్): జల్సాలకు అలవాటు పడి సెల్ ఫోన్లు దొంగిలిస్తున్న ఇద్దరు నిందితులను కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కాచిగూడ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘటన వివరాలను కాచిగూడ ఏసిపి వీ. రఘు , కాచిగూడ ఇన్స్పెక్టర్ పీ లక్ష్మి కాంత్ రెడ్డితో కలిసి వెల్లడించారు. మహబూబ్ నగర్ ప్రాంతానికి చెందిన ఏ. రాజు జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తూ.. కాచిగూడ ఫుట్ పాత్ పై నిద్రిస్తుండేవాడు. అదే క్రమంలో సిద్దిపేట ప్రాంతానికి చెందిన అబ్దుల్ ఖయ్యూం కాచిగూడలోని ఓ వైన్స్ షాపు వద్ద రాజుకి పరిచయం కావడంతో ఇరువురు కలిసి దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నారు. అయితే 25వ తేదీ రాత్రి కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద వి. శ్యాంబాబు అనే వ్యక్తిని బెదిరించి చేతులను కట్టేసి సెల్ ఫోన్ తో పాటు రూ. 1,200 వందలను నగదును దొంగిలించారు.

హుటాహుటిన శ్యాంబాబు కాచిగూడ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం క్రైమ్ బ్రాంచ్ ప్రత్యేక విభాగం పోలీసులు గాలించి ఇరువురి దొంగలను అరెస్ట్ చేశారు. నిందితుల నుండి రెండు సెల్ ఫోన్లు రూ.1200 వందల నగదును స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇటీవల సెల్ ఫోన్ దొంగతనాలు తరచుగా జరుగుతున్నాయని వాటిని అరికట్టేందుకు ప్రత్యేక టీంను ఏర్పాటు చేయనున్నట్లు ఏసీపీ రఘు వివరించారు. సెల్ ఫోన్ దొంగతనాలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు . కాచిగూడ రైల్వే స్టేషన్ చుట్టుపక్కల కార్డెన్ సర్చ్ నిర్వహించి పాత నేరస్తులను వెతికి పట్టుకుంటామని పేర్కొన్నారు. సమావేశంలో కాచిగూడ ఎస్ఐలు రవికుమార్, సుభాష్ పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, 1వ అంతస్తు
సుల్తాన్‌బజార్, కోఠి, హైదరాబాద్

వాహనాలు అమ్మకం

మేము వాహనాలను వేలం వేయుచున్నాము, వాటి వివరాలు దిగువ ఇవ్వబడినవి.

శాఖ పేరు : గాయత్రీనగర్, సంప్రదించండి : 9492708153

క్ర.సం	రుణగ్రహీత పేరు	రుణ ఖాతా నెం.	వాహనం నెం.	వాహనం తయారీ	వాహనం మోడల్	రిజర్వు ధర రూ.	ఇఎండి రూ.
1	జోగు మానిక	610206170000127	TS 07 UG 6892	MARUTHI	TOUR S DIESEL	4,00,000/-	40,000/-
శాఖ పేరు : కంటికల్, సంప్రదించండి : 7307157124							
1	కన్నెగంటి ఉపేందర్	327606120048103	TS 03 UC 5065	MARUTI	Baleno Alpha BSIV	1,66,500/-	16,650/-
2	మారీడి జ్యోతిర్మయి	327606120048110	TS 07 AXTR 7064	ISUZU	D-MAX CREW HR BSIV	8,01,000/-	80,100/-
3	శ్రీ షేక్ మొహియుద్దీన్	327606120048079	TS 12 UA 8482	MAHINDRA	XYLO D4 MDI CRDE 2WD	2,47,500/-	24,750/-
4	శ్రీ ఇ.పాపాయపల్లి శ్రీకాంత్	327606120048072	TS 11 UA 7431	TATA	INDICA EV2 CR4 CRAIL BSIV	63,000/-	6,300/-
శాఖ పేరు : ఫుట్‌కేసర్-1, సంప్రదించండి : 9102402212							
1	వి.పరమేష్‌గౌడ్	327506120006119	TS 08 UE 0378	CHEVROLET	ENJOY LS TCDI BSIV	81,000/-	8,100/-
2	కాసుల సురేష్	327506120006108	TS 08 UA 6050	MARUTI	RITZ LDI BSIV	1,57,500/-	15,750/-

వేలం తేది & సమయం : 15.06.2024న సా॥4.00గం॥లకు

ఇఎండి మొత్తంతో బిడ్ సమర్పించుట కొరకు చివరి తేది : 15.06.2024న మ॥3.00గం॥ల వరకు

వేలం ప్రదేశం :పైన పేర్కొన్న శాఖ ఆవరణలు

ఆఫర్ లేఖ మరియు హైదరాబాద్ వద్ద చెల్లించబడే విధముగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి పేరున తీసిన డి.డి., రిజర్వు ధర యొక్క 10% ఇఎండి (సఫలీకృతం కాని బిడ్డర్లకు వాపసు ఇవ్వబడును)తో పాటు సీలు వేసిన కొటేషన్లు కోరబడినవి. సఫలీకృత బిడ్డరు వెంటనే డి.డి.ద్వారా ఆఫరు మొత్తం యొక్క 25% చెల్లించాలి మరియు మిగిలిన మొత్తం అమ్మకం తేదీ నుండి 7 రోజులలోపు చెల్లించాలి. వాహనం "ఎక్కడ ఎలా ఉన్నది ఉన్నట్లుగా" కండిషన్‌పై వేలం వేయబడును. అధీకృత అధికారి, ఏ కారణం చూపకుండానే ఆఫర్/కొటేషన్ అంగీకరించుట / తిరస్కరించుట లేదా వేలం వాయిదా వేయుట / రద్దుచేయుటకు హక్కు కలిగి ఉన్నారు.
మరిన్ని వివరాల కొరకు సంబంధిత బ్రాంచ్ హెడ్స్ (వాహనం యొక్క తనిఖీతో సహా మొదలగునవి) దయచేసి సంప్రదించగలరు.

తేది :21.05.2024, ప్రదేశం : హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: సెరీబ్రం ఐటీ పార్క్, బి2 బిల్డింగ్, 5వ అంతస్తు, కల్యాణీనగర్, పూణె, మహారాష్ట్ర 411014, శాఖా కార్యాలయం: 2వ అంతస్తు, ఫ్లాట్ నెం. 203, ఆఫీస్ నెం. 3ఎ & 3బి, ఆదిత్య ట్రేడ్ సెంటర్, పాస్‌పోర్ట్ ఆఫీస్ పైన, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500038. అభీకృత అధికార వివరాలు: పేరు: రాజేష్ సింగ్, ఇ-మెయిల్ ఐడి: Rajesh.singh@bajajfinserv.in మొబైల్ నెం. 9703202320//8669189048

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ('యాక్ట్') క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన

యావన్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత / సహ రుణగ్రహీతలు దిగువ వివరించిన స్థిరాస్తిని బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ('బిహెచ్ఎఫ్ఎల్') కు తనఖా ఉంచారు మరియు SARFAESI ACT 2002 మరియు అందులోని రూల్స్‌ను అనుసరించి అధీకృత అధికారిచే సదరు స్థిరాస్తి ('హామీగల ఆస్తి / ఆస్తి') స్వాధీనం చేసుకోబడినది. హామీగల ఆస్తిని దిగువ వివరించిన విధంగా బిహెచ్ఎఫ్ఎల్‌కు చెల్లించవలసిన రుణ బాకీలు, వర్తించు వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు మొదలగునవి రాబట్టుట కొరకు బిడ్డింగ్ ద్వారా బహిరంగ వేలం ద్వారా విక్రయించడం జరుగును. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ (ఇక మీదట రూల్స్‌గా వ్యవహరించబడును) యొక్క రూల్ నెం. 8 & 9 క్రింద మరియు దిగువ పేర్కొనబడిన నియమ నిబంధనలపై "అక్కడ ఏది ఉంటే అది", "ఉన్నది ఉన్నట్లుగానే" మరియు "ఎటువంటి రుణ బాధ్యత లేకుండా" పద్ధతిన అలాగే డిఆర్‌టి-2, హైదరాబాద్ సమక్షములో పెండింగ్‌లో ఉన్న ఎస్ఎ 531/2023 యొక్క అవుట్‌కంకు లోబడి 29.06.2024న హామీగల ఆస్తి యొక్క అమ్మకం ఉంటుంది.

రుణ ఖాతా వివరాలు / రుణగ్రహీత/లు & గ్యారంటారు/లు పేరు & చిరునామా		
ఎల్ఎన్ఎ:- హెచ్400ఇఎన్50400722 మరియు హెచ్400ఎఫ్ఎల్టి0821573 1. అలియంజ్ అప్రాల్స్ - రుణగ్రహీత 2వ అంతస్తు, 2/4/552/202, లక్ష్మి ప్లాజా, రాంగోపాల్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500003. 2. జయంతి గీత -సహ- రుణగ్రహీత, 3. రాజా స్వరూప్ కుమార్ - సహ-రుణగ్రహీత, పై ఇరువురి చిరునామా: ఫ్లాట్ నెం. 104, సూర్యా సెరల్, 1-4-880/2/43, ఎన్‌బిహెచ్ కాలనీ, గాంధీనగర్, హైదరాబాద్, తెలంగాణ-500080. చెల్లించవలసిన మొత్తం బకాయి: రూ.74,27,094/- (డెబ్బై నాలుగు లక్షల ఇరవై ఏడు వేల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే) తోపాటు 15.05.2024 నుండి వర్తించు విధంగా భవిష్యత్ వడ్డీ మరియు అయ్యే ఛార్జీలు.	1) ఇ-వేలం తేదీ & సమయం 2. ఇఎండి సమర్పించుటకు చివరి తేది 3. ఆస్తి తనిఖీ తేదీ & సమయం 4. ఆస్తి వివరణ 1) ఇ-వేలం తేదీ: 29/06/2024 న ఉ.11.00 గం.ల నుండి మ.12.00 గం.ల మధ్య 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో 2) కెవైసి తో ఇఎండి సమర్పించుటకు చివరి తేది: 28.06.2024న సా.5.00 గం.ల వరకు (బిఎస్‌టి) 3) తనిఖీ తేది: 29.05.2024 నుండి 27.06.2024 వరకు ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం.ల మధ్య (బిఎస్‌టి) స్థిరాస్తి యొక్క వివరణ: ఎన్‌బిహెచ్ ఆఫీసర్స్ కాలనీ, బాకారం హైదరాబాద్ వద్ద "సూర్యా సెరల్" గా పిలవబడే, మున్సిపల్ నెం.లు 1-4-880/2/38, 1-4-880/2/38/1 మరియు 1-4-880/2/43 కలిగిన ఆవరణలలో మొత్తం 900 చ.గ.లలో 50 చ.గ.ల అవిభాజ్య వాటా భూమితోపాటు, సదరు నివాస కాంప్లెక్స్ యొక్క భాగంగా ఉన్న కార్ పార్కింగ్, ఉమ్మడి ఏరియాలు సహా 1560 చ.అ.ల తో మొదటి అంతస్తుపై నివాస ఫ్లాట్ నెం. 104 ఆస్తి యావత్తు. తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: కారిడార్ మరియు డక్ట్. 5. చరాస్తి యొక్క వివరణ: సీలింగ్ ఫ్యాన్లు 5 బ్లేడ్ -1, సీలింగ్ ఫ్యాన్-4, వింటో ఎసి-2, ట్యూబ్‌లైట్స్-7, గీజర్-1, వాటర్ ప్యూరిఫయ్యర్-1, ఉడెన్ స్టూల్ చిన్నది-1	● రిజర్వు ధర ● ఆస్తి యొక్క ఇఎండి ● బిడ్ పెంపుదల స్థిరాస్తుల కొరకు రిజర్వు ధర రూ. 56,00,000/- (యాభై ఆరు లక్షల రూపాయలు మాత్రమే) ఇఎండి: రూ.5,60,000/- (ఐదు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే) రిజర్వు ధర యొక్క 10% బిడ్ పెంపుదల - రూ.50,000/- (యాభై వేల రూపాయలు మాత్రమే) & అట్టి గుణిజాలలో చరాస్తుల కొరకు రిజర్వు ధర రూ. 7,500/- (ఏడు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే) ఇఎండి: రూ.750/- (ఏడు వందల యాభై రూపాయలు మాత్రమే)

బహిరంగ వేలం యొక్క నియమ నిబంధనలు దిగువ విధంగా ఉన్నవి:
● బహిరంగ వేలం "ఉన్నది ఉన్నట్లుగానే", "అక్కడ ఏది ఉంటే అది" మరియు "ఎటువంటి రుణ బాధ్యత లేకుండా" పద్ధతిన ఉంటుంది మరియు బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తెలిసినప్పటికీ లేదా తెలియనప్పటికీ అన్ని ప్రస్తుత మరియు భవిష్యత్ తనఖా రుణభారాలతో విక్రయించబడును.
● రిజర్వు ధర కంటే తక్కువకు హామీగల ఆస్తి విక్రయించబడదు.
● వేలం అమ్మకం ఇ-వేలం పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ ఉంటుంది.
● ప్రతి 5 నిముషాల అపరిమిత పొడిగింపుతో 29 జూన్, 2024న ఉ.11.00 గం.ల నుండి మ.12.00 గం.ల వరకు పోర్టల్ https://bankauctions.in ద్వారా ఇ-వేలం ఉంటుంది.
● వేలంజాతక నియమ నిబంధనల కొరకు దయచేసి కంపెనీ వెబ్‌సైట్ URL https://www.bajajhousingfinance.in/auction-notices ను దయచేసి రెఫర్ చేయండి లేదా ఏదేని వివరణ కొరకు దయచేసి అధీకృత అధికారిని సంప్రదించండి.

తేది: 28-05-2024 సం/- (రాజేష్ సింగ్) అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్